

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతి యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 8, మే 2026 | సంపుటి :16 సంచిక :43 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ నేతల దాడి..



### కరీంనగర్‌లో ఉద్రిక్తత

2 లో..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నేతలు దాడి చేశారు. అలాగే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై దాడి చేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. దీంతో కరీంనగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసన బీజేపీ నేతలు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈరోజు(గురువారం) ఉదయం కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించి.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ ఆరోపణలు గుప్పించారు.

## రసవత్తరంగా తమిళనాట రాజకీయాలు..

### కోర్టును ఆశ్రయించనున్న విజయ్?



తమిళనాట రాజకీయాలు ఉత్కంఠను పెంచుతున్నాయి. విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకున్నప్పటికీ మ్యాజిక్ ఫిగర్‌ను (118 సీట్లు) చేరుకోలేకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం వ్యవహారం తమిళనాడు గవర్నర్ పరిధిలో ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 118 మంది ఎమ్మెల్యేల మద్దతును ధ్రువీకరిస్తూ లేఖను సమర్పించాలని గవర్నర్ ఆర్‌వీ ఆర్లేకర్ విజయ్‌ను కోరినట్టు



వార్త 2లో

సమాచారం. టీవీకేకు తగిన సంఖ్యా బలం లేదన్న సందేహం గవర్నర్‌కు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గురువారం ఉదయం కూడా గవర్నర్ నుంచి విజయ్‌కు పలు ప్రశ్నలు ఎదురైనట్టు తెలిసింది. తమకు113 ఎమ్మెల్యేలతో (108 టీవీకే ఎమ్మెల్యేలు, 5 కాంగ్రెస్ ఎమ్మెల్యేలు) మద్దతుతో పాటు రెండు లెఫ్ట్ పార్టీలు (4 ఎమ్మెల్యేలు), మరో రెండు ప్రాంతీయ పార్టీల (6 ఎమ్యెల్యేలు) మద్దతు ఉందని విజయ్ చెప్పినట్టు తెలుస్తోంది.

## సమాధానం చెప్పలేకే దాడులు..

- దాడి చేయడం దుర్మార్గమైన చర్య
- కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర
- సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్..
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం

వివరాలు 2 లో..





2

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం: డీజీపీ సీవీ ఆనంద్

రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు.



2

## కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాప్ దోపిడీ కేసులో ట్విస్ట్

కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాపు దోపిడీ కేసులో ట్విస్ట్ బయటపడింది. దోపిడీ కోసం దుండగులు ఉపయోగించిన బైక్‌కు.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి వాహనం నంబర్ వాడినట్లు విచారణలో బయటపడింది. హైదరాబాద్‌కు చెందిన మొబైల్ షాపు వ్యాపారి ద్విచక్ర వాహనం నంబర్‌ను దుండగులు వాడినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే సదరు వ్యాపారిని హైదరాబాద్, కరీంనగర్ పోలీసులు విచారించారు. విచారణలో మొబైల్ వ్యాపారి అపాచీ బైక్ నంబర్‌ను దుండుగులు ఉపయోగించిన బైక్‌కు పెట్టుకుని పోలీసుల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినట్లు బయటపడింది.

### రైతుబంధు ఎగ్గొట్టింది బీఆర్ఎస్..

## ఇచ్చింది రేవంత్ సర్కార్: తుమ్మల

రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.



వార్త 2లో

### మంత్రిగా ఉండి ఇలా మాట్లాడతారా..

## కొండా సురేఖపై రాజాసింగ్ ఫైర్

జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ ఎలా అంటారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు.



వార్త 2లో



2

## హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తాం: రంగనాథ్

: హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా కావాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) మిర్యాలగూడలో రంగనాథ్ పర్యటించారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రతి రైతు ఇబ్బంది పడుతున్నారు : హరీష్ రావు



2

## బిహార్ క్యాబినెట్ విస్తరణ.. మంత్రిగా నితీస్ కుమారుడు ప్రమాణం

2



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ నేతల దాడి..

### కరీంనగర్‌లో ఉద్రిక్తత





**కరీంనగర్, న్యూస్‌వార్ ప్రతినిధి**

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నేతలు దాడి చేశారు. అలాగే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై దాడి చేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. దీంతో కరీంనగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసన బీజేపీ నేతలు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈరోజు(గురువారం) ఉదయం కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించి.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ ఆరోపణలు గుప్పించారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై బండి సంజయ్ అనుచరులు, బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టిన కమలాకర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. బీజేపీ శ్రేణుల దాడిలో కార్యాలయం అద్దాలు, పూల కుండీలు ధ్వంసమయ్యాయి. అక్కడే ఉన్న కౌశిక్ రెడ్డి కారుపై దాడి చేసి అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. బీజేపీ శ్రేణులను చెదరగొట్టారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ నేతల దాడులతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కరీంనగర్ నుంచి జగిత్యాలకు వెళ్లే జాతీయ రహదారిని మూసివేసిన పోలీసులు.. వేరే మార్గంలో వాహనాలను మళ్లిస్తున్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

**సిరిసిల్లలో హైటెన్షన్..**

మరోవైపు సిరిసిల్లలో బండి సంజయ్ పర్యటనపై హైటెన్షన్ నెలకొంది. కేటీఆర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. కేంద్ర మంత్రి పర్యటనను అడ్డుకునేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీఆర్ఎస్ శ్రేణులను ముందుస్తుగా అరెస్ట్ చేశారు. భారీగా పోలీసులు మోహరించారు.

# సమాధానం చెప్పలేకే దాడులు..

### దాడి చేయడం దుర్మార్గమైన చర్య

### కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర

### సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్..

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం

**హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు.

**కేటీఆర్ ట్వీట్..**

'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయ ంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాప్ దోపిడీ కేసులో ట్విస్ట్

**కరీంనగర్,**

కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాపు దోపిడీ కేసులో ట్విస్ట్ బయటపడింది. దోపిడీ కోసం దుండగులు ఉపయోగించిన బైక్‌కు.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి వాహనం నంబర్ వాడినట్లు విచారణలో బయటపడింది. హైదరాబాద్‌కు చెందిన మొబైల్ షాపు వ్యాపారి ద్విచక్ర వాహనం నంబర్‌ను దుండగులు వాడినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే సదరు వ్యాపారిని హైదరాబాద్, కరీంనగర్ పోలీసులు విచారించారు. విచారణలో మొబైల్ వ్యాపారి అపాచీ బైక్ నంబర్‌ను దుండుగులు ఉపయోగించిన బైక్‌కు పెట్టుకుని పోలీసుల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినట్లు బయటపడింది. దీంతో ఆ నంబర్ దోపిడీ దొంగలకు ఎలా తెలిసిందనే దానిపై పోలీసులు ఆరా తీశారు. హైదరాబాద్‌కు చెందిన మొబైల్ వ్యాపారి ఇటీవల తన అపాచీ బైక్ అమ్మడానికి ాూశలో పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. దుండగులు ో బైక్ నంబర్‌ను గుర్తు పెట్టుకుని ఆ నంబర్‌ను ఉపయోగించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# రసవత్తరంగా తమిళనాట రాజకీయాలు..

## కోర్టును ఆశ్రయించనున్న విజయ్?

**ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి**



తమిళనాట రాజకీయాలు ఉత్కంఠను పెంచుతున్నాయి. విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకున్నప్పటికీ మ్యాజిక్ ఫిగర్‌ను (118 సీట్లు) చేరుకోలేకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం వ్యవహారం తమిళనాడు గవర్నర్ పరిధిలో ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 118 మంది ఎమ్మెల్యేల మద్దతును ధ్రువీకరిస్తూ లేఖను సమర్పించాలని గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్ విజయ్‌ను కోరినట్టు సమాచారం. టీవీకేకు తగిన సంఖ్యా బలం లేదన్న సందేహం గవర్నర్‌కు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గురువారం ఉదయం కూడా గవర్నర్ నుంచి విజయ్‌కు పలు ప్రశ్నలు ఎదురైనట్టు తెలిసింది. తమకు113 ఎమ్మెల్యేలతో (108 టీవీకే ఎమ్మెల్యేలు, 5 కాంగ్రెస్ ఎమ్మెల్యేలు) మద్దతుతో పాటు రెండు లెఫ్ట్ పార్టీలు (4 ఎమ్మెల్యేలు), మరో రెండు ప్రాంతీయ పార్టీల (6 ఎమ్మెల్యేలు) మద్దతు ఉందని విజయ్ చెప్పినట్టు తెలుస్తోంది. ఫ్లోర్ టెస్టుకు కూడా తాను సిద్ధమని విజయ్ పేర్కొన్నట్టు సమాచారం. అయితే, విజయ్ ఈ విషయంలో కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్టు కూడా జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బుధవారం టీవీకే అధినేత విజయ్ గవర్నర్‌ను కలిసిన విషయం తెలిసిందే. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలన్న విజయ్ ప్రతిపాదనకు గవర్నర్ నో చెప్పారు. ఇక టీవీకేకు మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, మతవాద శక్తులతో జత కట్టవద్దని విజయ్‌కు షరతు విధించింది. కాంగ్రెస్‌తో పాటు సీపీఐ (ఇద్దరు ఎమ్మెల్యేలు), సీపీఎమ్ (ఇద్దరు ఎమ్మెల్యేలు), వీసీకే (ఇద్దరు ఎమ్మెల్యేలు), పీఎమ్‌కేలను (నలుగురు ఎమ్మెల్యేలు) కలుపుకుంటే టీవీకే సంఖ్యా బలం 122కు చేరుతుంది. ఈ కూటమి ఏర్పాటుకు విజయ్ కూడా సుముఖంగానే ఉన్నారు. అయితే, విజయ్‌కు రాజకీయ ప్రత్యర్థి అయిన డీఎమ్‌కేతో వీసీకే ఎన్నికల మునుపే జట్టుకట్టింది. ఇక, పీఎమ్‌కే బీజేపీకి మద్దతు పలికింది. దీంతో, తదుపరి పరిణామాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం: డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**

రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తాం: రంగనాథ్

**నల్లగొండ, న్యూస్‌వార్ ప్రతినిధి**

: హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా కావాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) మిర్యాలగూడలో రంగనాథ్ పర్యటించారు. పలు కార్యక్ర మాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. కబ్జాలపై హైడ్రాకు వేలాదిగా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించ డమే లక్ష్యంగా తాము చర్యలు చేపడుతున్నామని వివరించారు. నాలుగు వారాల పాటు ప్రజావాణిని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. ఇప్పుడున్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ప్రజావాణిని రద్దు చేశామని ప్రస్తావించారు. హైడ్రాకు వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయిస్తున్నారని తెలిపారు. కబ్జాల నుంచి సుమారుగా రూ. 85 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని వెల్లడించారు. మరో ఏడాదిలో రూ.లక్ష కోట్లు విలువ చేసే భూములను తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా పరిధిలోనే రూ.10 లక్షల కోట్ల విలువ చేసే భూములు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం ఉందని రంగనాథ్ పేర్కొన్నారు.

# మంత్రిగా ఉండి ఇలా మాట్లాడతారా.. కొండా సురేఖపై రాజాసింగ్ ఫైర్

**హైదరాబాద్,**

జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ ఎలా అంటారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంతా బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమీషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమీషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు.

# రైతుబంధు ఎగ్గొట్టింది బీఆర్ఎస్.. ఇచ్చింది రేవంత్ సర్కార్: తుమ్మల

**హనుమకొండ, న్యూస్‌వార్ ప్రతినిధి**

రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నిన్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్ అండ్ కో చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమానపరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రతి రైతు ఇబ్బంది పడుతున్నారు : హరీష్ రావు

**హైదరాబాద్:న్యూస్‌వార్ ప్రతినిధి**

తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ అని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ఖేల్ ఖతం అని అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఢిల్లీకి 70 సార్లు పోవడం తప్ప సిఎం రేవంత్ రెడ్డి సాధించింది ఏమీ లేదని, రైతులను రేవంత్ రాచిరంపాన పెడుతున్నారని విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమాటలు తప్ప చేసిందేమీ లేదని, వడ్లు కొంటున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వడ్లు కొంటే రైతులు రోడ్లపై ధర్నాలు ఎందుకు చేస్తున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రతి రైతు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ పని అయిపోయిందని, తొక్కుకుంటూ వచ్చిన రేవంత్ కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

# బిహార్ క్యాబినెట్ విస్తరణ.. మంత్రిగా నితీస్ కుమారుడు ప్రమాణం

**పాట్నా:**

బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిశాంత్ తోపాటు భారతీయ జనతా పార్టీ (బిజెపి), జనతా దళ్ యునైటెడ్ (జెడియు), కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్)కు చెందిన మరో 31 మంది నాయకులకు బీహార్ మంత్రివర్గంలో చోటు లభించింది. గురువారం పాట్నాలో గవర్నర్, వీరి చేత మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర నాయకులు కాగా, బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నితీష్ కుమార్ .. రాజ్యసభ వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బిహార్ లో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరింది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

## లడఖ్‌లో నిశ్శబ్ద అసంతృప్తి

లడఖ్‌లో కొనసాగుతున్న నిశ్శబ్ద అసంతృప్తి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి హామీలకు వ్యతిరేకంగా నిలుస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల లడఖ్‌కు యూనియన్ టెర్రిటరీ హోదావల్ల లభిస్తున్న ప్రయోజనాలను, మెరుగైన పరిపాలనా సామర్థ్యం, వేగవంతమైన మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ ప్రాధాన్యాలతో సన్నిహిత అనుసంధానం గురించి ప్రస్తావించారు. సున్నితమైన సరిహద్దు ప్రాంతాల్లో కేంద్రీకరణ అభివృద్ధి, భద్రతకు దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇక్కడి పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలు, స్థానిక ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలను వెల్లడిస్తున్నాయి. అధికార వాదనలకు, ప్రజల భావోద్వేగాలకు మధ్య ఉన్న ఈ వ్యత్యాసం, ప్రాతినిధ్యం, పర్యావరణ పరిరక్షణ, పరిపాలనా కేంద్రీకరణ పరిమితులపై కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది. లడఖ్ ప్రజల ఉద్యమం స్పష్టమైన, సాధ్యమైన డిమాండ్లపై కేంద్రీకృతమై ఉంది. పౌరసమాజ సంస్థలు, విద్యార్థి సంఘాలు, మత సంస్థలు కలిసి రాజ్యాంగపరమైన ఆశయాలు, వాస్తవ అవసరాలను ప్రతిబింబించే డిమాండ్లను ముందుకు తెచ్చాయి. ముఖ్యంగా రాష్ట్ర హోదా లేకపోతే కనీసం శాసనసభ ఏర్పాటు చేయాలన్నది ప్రధాన డిమాండ్. 2019లో జమ్మూకశ్మీర్ నుంచి లడఖ్ వేరుపడిన తర్వాత కోల్పోయిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని పునరుద్ధరించాలన్నదే దీని ఉద్దేశం. ఎన్నికైన శాసనసభ లేకపోవడంతో నిర్ణయాధికారం అధికార యంత్రాంగం చేతుల్లోనే కేంద్రీకృతమై, ప్రజాస్వామ్య పాలనకు కీలకమైన బాధ్యతా వ్యవస్థ బలహీనపడిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద లడఖ్‌ను చేర్చాలన్న డిమాండ్ కూడా అంతే ప్రాధాన్యమైంది. ఈ నిబంధన ఉత్తర తూర్పు రాష్ట్రాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు రూపొందించబడింది. భూమి, వనరులు, స్థానిక పాలనపై స్వయం ప్రతిపత్తి కలిగిన జిల్లా మండళ్లను ఇది అందిస్తుంది. గిరిజన జనాభా అధికంగా ఉన్న, సున్నితమైన పర్యావరణ వ్యవస్థ కలిగిన లడఖ్‌కు కూడా ఇలాంటి రక్షణ అవసరమని కార్యకర్తలు వాదిస్తున్నారు. ఇటువంటి రాజ్యాంగ రక్షణలు లేకపోతే, నియంత్రణ లేని భూసేకరణ, జనాభా ఒత్తిళ్లు, ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఎత్తైన, ఎడారి ప్రాంతమైన లడఖ్‌లో పర్యావరణ సమతుల్యత చాలా నాజూకుగా ఉండటంతో, భూమి వినియోగం లేదా జనాభా మార్పుల్లో చిన్న మార్పులు కూడా తీవ్రమైన ప్రభావాలు చూపే అవకాశముంది. బిజెపి లడఖ్‌లో స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇవ్వాలన్న డిమాండ్, పరిపాలనా పునర్వ్యవస్థీకరణ తర్వాత తాము పక్కకు నెట్టబడతామనే భయం స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ప్రస్తుతం లడఖ్ నేరుగా కేంద్ర ప్రభుత్వ పాలనలో ఉండటంతో, ముఖ్యంగా ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో స్థానికేతరులు అధికంగా అవకాశాలు పొందుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీనివల్ల స్థానిక యువత వెనుకబడే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఈ సమస్య కేవలం ఉపాధి పరిమితిలోనే కాకుండా, ఆర్థిక న్యాయం, సమాన అభివృద్ధి వంటి విస్తృత అంశాలతో కూడా అనుసంధానమై ఉంది. కేవలం మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఈ సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక స్థానికుల్లో పెరుగుతున్న వేర్పాటు భావనకు కారణం కేవలం ఈ డిమాండ్ల స్వభావమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడమేనని భావిస్తున్నారు. చర్చలు ప్రారంభమయ్యాయి, కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి కానీ, ముఖ్యమైన డిమాండ్లు.. ఆరో షెడ్యూల్ హోదా, శాసన అధికారాల పునరుద్ధరణ. ఇవి నెరవేరుతాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఈ ఆలస్యం వల్ల, సమస్య పరిష్కారానికి కాకుండా సమయాన్ని గడపడానికి మాత్రమే ఈ చర్చలు ఉపయోగపడుతున్నాయనే అభిప్రాయం బలపడుతోంది. ఈ విధమైన భావనలు, అత్యంత కీలకమైన ప్రాంతంలో సంస్థలపై విశ్వాసం దీర్ఘకాలిక ప్రభావాలు చూపే అవకాశం ఉంది. ఈ అంశానికి రాజకీయ కోణం కూడా మరింత బలపడింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, అభివృద్ధి పేరుతో లడఖ్ ప్రజలను పక్కన పెట్టారని ఆరోపించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, లడఖ్ సమస్య దేశంలో పెరుగుతున్న కేంద్రీకరణ ధోరణిలో భాగమై, ఫెడరల్ సూత్రాలను బలహీనపరిచే ప్రమాదం ఉంది. ఈ విమర్శలు రాజకీయ రంగు దాల్చినా, విస్తృత ప్రభావం కలిగిన రాజ్యాంగ మార్పులకు, ప్రజల ప్రాతినిధ్యాన్ని తగ్గించడమే కాకుండా, మరింత బలపరచడం అవసరమా అన్న ఒక ముఖ్యమైన ప్రజాస్వామ్య ప్రశ్న తలెత్తుతోంది. లడఖ్ సమస్యను కేవలం కేంద్ర ప్రభుత్వం, దాని విమర్శకుల మధ్య ఉన్న ఘర్షణగా చూడటం సరళీకరణ అవుతుంది. ముఖ్యంగా చైనా సరిహద్దుకు ఆనుకుని ఉన్న వ్యూహాత్మకంగా కీలక ప్రాంతమైన లడఖ్‌లో మౌలిక వసతులు, కనెక్టివిటీపై ప్రభుత్వం పెడుతున్న దృష్టి ప్రాముఖ్యత కలిగినదే. రహదారులు, టెలీకమ్యూనికేషన్, రక్షణ సంబంధిత ప్రాజెక్టులు జాతీయ భద్రతకే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి అభివృద్ధి అవసరమా అనే ప్రశ్న కాదు; ఆ అభివృద్ధి రూపకల్పన, అమలు ప్రక్రియలో స్థానికుల అభిప్రాయాలు, పర్యావరణ పరిమితులు ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటున్నామన్నదే అసలు ప్రశ్న. . పరిమిత నీటి వనరులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, మానవ కార్యకలాపాలు ప్రకృతి మధ్య ఉన్న సున్నిత సమతుల్యత ఇక్కడి ప్రత్యేకత. ఇలాంటి పరిస్థితుల్లో వేగవంతమైన, విస్తృత స్థాయి అభివృద్ధి, సరైన పర్యావరణ పరిరక్షణ చర్యలు లేకుండా జరిగితే ఈ సమతుల్యతకు తిరుగులేని నష్టం కలిగే ప్రమాదం ఉంది. సోనం వాంగ్‌చుక్ వంటి కార్యకర్తలు భూమి, వనరులపై స్థానిక నియంత్రణే స్థిరమైన అభివృద్ధికి కీలకమని పునరుద్ఘాటిస్తున్నారు. ఒక ప్రాంతాన్ని అర్థం చేసుకున్నవారు, అక్కడే నివసించే వారే దాన్ని కాపాడటానికి ఉత్తమంగా సన్నద్ధమై ఉంటారన్న సూత్రాన్ని వారు ముందుకు తెస్తున్నారు. లడఖ్ సమస్య ప్రతిధ్వని దేశ సరిహద్దులను దాటి, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా విస్తరిస్తోంది. మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో కేంద్రాధికారం స్థానిక స్వయం ప్రతిపత్తి మధ్య ఉద్రిక్తతలు చాలా కాలంగా కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో ఆరో షెడ్యూల్ వంటి రాజ్యాంగ రక్షణలు స్థానిక గిరిజన హక్కులను కాపాడటంలో, రాజకీయ సమన్వయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విధానాల్లో సవాళ్లు ఉన్నప్పటికీ, స్వయం ప్రతిపత్తి, సమగ్రత పరస్పర విరుద్ధాలు కావని, అవి పరస్పరం బలోపేతం చేసుకునే అంశాలని ఈ అనుభవం సూచిస్తోంది. పాలకులకు లడఖ్ పరిణామాలు ఒక స్పష్టమైన పాఠాన్ని చెబుతున్నాయి. పరిపాలనా సామర్థ్యం, వ్యూహాత్మక నియంత్రణ ముఖ్యమైనవే అయినప్పటికీ, అవి ప్రజాస్వామ్య భాగస్వామ్యం, సాంస్కృతిక సున్నితత్వానికి ప్రత్యామ్నాయం కావు. సరిహద్దు ప్రాంతాలు కేవలం భద్రత కోసం ఉన్న భూభాగాలు మాత్రమే కావు; అవి చరిత్ర, గుర్తింపు, ఆశయాలతో నిండిన జీవన ప్రాంతాలు. స్థానికుల పాత్రను పక్కన పెట్టి కేంద్రీకృత నిర్ణయాలకు ప్రాధాన్యం ఇస్తే, నివారించాలనుకున్న అసంతృప్తినే మరింతగా పెంచే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ అంతరాన్ని తగ్గించే మార్గం మాటలకే పరిమితం కాకుండా, స్పష్టమైన చర్యల ద్వారా సాధ్యమవుతుంది. లడఖ్‌ను ఆరో షెడ్యూల్ పరిధిలోకి తీసుకురావడం ద్వారా భూమి, సంస్కృతి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించవచ్చు. రాజకీయ ప్రాతినిధ్యం, బాధ్యతా వ్యవస్థను పునరుద్ధరించవచ్చు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం, స్థానిక వర్గాల మధ్య నిరంతర సంభాషణను వ్యవస్థీకరించడం అత్యంత కీలకం. విధాన నిర్ణయాలు ప్రభావితమయ్యే ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా ఉండాలి. ఇది సాధారణ విషయం కాదు. లడఖ్ భవిష్యత్ దిశ, దేశంలోని ఇతర సరిహద్దు ప్రాంతాల పాలనకు.. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు ఒక నమూనాగా మారే అవకాశం ఉంది. అభివృద్ధి, భద్రత, స్వయం ప్రతిపత్తి మధ్య సమతుల్యతను సాధించే విధానం జాతీయ సమగ్రతను బలపరుస్తుంది. లేదంటే స్థానిక ఆశయాలను విస్మరించే విధానాలు వేరుపాటు భావనను మరింతగా పెంచవచ్చు. లడఖ్ నుంచి వినిపిస్తున్న స్వరాలు కేంద్రానికి వ్యతిరేకంగా కాకుండా, మరింత సమగ్రత కలిగిన పాలన కోసం చేస్తున్న విజ్ఞప్తులు. ఈ స్వరాలను నిజాయితీగా, రాజ్యాంగ దృష్టితో పరిగణనలోకి తీసుకోవడం భారత ప్రజాస్వామ్య బలాన్ని మరింత స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.




## విధులకు ఏళ్లుగా గౌర్హాజరు 51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం

### క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్



**అమరావతి,**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్–1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. . త్వరలోనే మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా ఇటువంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విధులకు గైర్హాజరైన వారిలో కాకుండా, మరో 33 మంది వైద్యులకు ప్రభుత్వం ఛార్జిమెమోలు జారీ చేసింది. వైద్య సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి

### పట్టణంలో అన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా

### మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

**మచిలీపట్నం**

బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బుధవారం బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి



రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడం లో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014–19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారన్ని ÷ర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

## అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

**జయశంకర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హార్, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదల

### రాయగడ కేంద్రంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఏర్పాటు

### రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ

**విశాఖపట్టణం,**

విశాఖపట్టణం కేంద్రంగా కొత్త రైల్వేజోన్ గెజిట్‌ను కేంద్ర రైల్వే బోర్డు అధికారికంగా విడుదల చేసింది. జూన్ 1, 2026 నుంచి దక్షిణ కోస్తా రైల్వేను అధికారికంగా ప్రారంభించనుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్టణం, రాయగడ డివిజన్లుగా మార్పు చేసింది. దక్షిణ కోస్తా, ఈస్ట్ కోస్ట్, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలో కీలక మార్పులు చేసింది. పాత వాల్తేరు డివిజన్‌లోని విశాఖ నగరం సహా పరిసర ప్రాంతాలు ఇకపై విశాఖపట్టణం డివిజన్‌గా మార్చింది. రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద పనిచేస్తుందని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. దక్షిణ కోస్తా రైల్వే పరిధి కొత్త జోన్ పరిధిలోకి గుంతకల్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం డివిజన్లను ఏర్పాటుచేసింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో గల 'ఇచ్ఛాపురం నుంచి పలాస' వరకు గల మార్గాన్ని విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్ డివిజన్ నుంచి 'రాయచూర్ – వాడి సెక్షన్' సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. పగిడిపల్లి – విష్ణుపురం మార్గాన్ని.. గుంటూరు డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్పు చేసింది. కొండపల్లి – మోటుమర్రి మార్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య సింగపూర్ రోడ్ – విజయనగరం కొత్త సరిహద్దు ఖరారు చేసింది. సౌత్ పోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య స్పష్టమైన సరిహద్దు కిలోమీటర్లను గెజిట్‌లో రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.

## సినిమా పేరుతో 25 లక్షల మోసం

### సంగీత దర్శకుడు పలాశ్ మచ్చుల్‌పై కేసు

**ముంబయి,**

ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చుల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చుల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చుల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷–లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

## ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి నియామకం

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## పరేడ్ గ్రౌండ్స్ లో మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**చండూర్ మే 6 (న్యూస్ వార్)**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈ నెల 10న జరిగే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ చండూరు మున్సిపల్ ఇంచార్జ్ ఆలె చిరంజీవి పిలుపునిచ్చారు. మున్సిపల్ కేంద్రంలోని శీలాఅనసూయ గార్డెన్స్ లో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రం లో కూడా బిజెపి అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారమే లక్ష్యంగా కేంద్ర నాయకత్వం దృష్టి సారించిందని, తెలంగాణ అభివృద్ధి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. మోదీ బహిరంగ సభ తర్వాత రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు సంభవిస్తాయని, ప్రతి కార్యకర్త నూతనోత్సాహంతో బహిరంగ సభకు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, సోమ శంకర్, ఇరిగి ఆంజనేయులు, దోటి కిరణ్, మాదగోని స్వామి, దోటి శివ, చెనగాని శేఖర్, దోటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు సాగాలి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకులను ఎదిరించి, సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడని, నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ లు పిలుపునిచ్చారు. పట్టణంలోని వారి నివాసంలో గురువారం అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని, సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు, దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సాయుధ పోరాటం తోనే దేశానికి స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన గొప్ప యోధుడని తెలిపారు. కేవలం 27 ఏళ్ళ వయస్సులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అతని అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టాడని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలనే బలమైన సంకల్పంతో, గిరిజనులపై బ్రిటిష్ అటవీ చట్టాలు (పోడు సాగు నిషేధించడం) వల్ల జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొంటూ, గిరిజనులను కూడగట్టి, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటమే మార్గమని, బ్రిటిష్ సైన్యంపై గెరిల్లా పోరాటం సాధించిన గొప్ప వీరుడని కొనియాడారు. తెల్లదొరల వెన్నుల్లో వణుకు పుట్టించిన అల్లూరి సీతారామరాజును ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటిష్ బలగాలు మోహరించి, ఆయనను బంధించి, కాల్చి చంపారని తెలిపారు. నేటి యువత అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని, సేవా భావం, దేశభక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు పెందోట వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంద మకరందు గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని డిసిపి కార్యాలయంలో డిసిపి ఎ భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను క్రమంగా నిర్వర్తిస్తూ, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిచిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి నజరానా రైతులకు జరిమానా

## ఐకెపి కేంద్రాల సందర్శనలో హరీష్ రావు

**చౌటుప్పల్ మే 6 (న్యూస్ వార్)**



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజమంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ స్థానిక మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి సందర్శించిన సమయంలో రైతులు నెల రోజులైనా వడ్లు కొనడం లేదని, తరుగు పేరుతో దోచుకుంటున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నా, సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో వడ్ల కొనుగోళ్లలో ఏనాడూ ఇంతటి దారుణ పరిస్థితులు లేవని కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా, రైతుబంధు, సాగునీరు, కరెంటు, చివరికి పండిన పంట అమ్ముకునే దాకా అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయని ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ పెట్టి మేం చాలా బాగా వడ్లు కొంటున్నాం, ఎవరికీ ఇబ్బంది లేదు అని గొప్పలు చెప్పారు. అయ్యా ఉత్తమ్ నేను ఏసీ రూమ్ లో కూర్చుని మాట్లాడటం లేదు. నీ జిల్లాలోని చౌటుప్పల్ మార్కెట్లో రైతుల మధ్య నిలబడి మాట్లాడుతున్నా. ఈ తల్లీ, ఈ చెల్లెలు తమ వడ్లు మార్కెట్ కు తెచ్చి 24 రోజులైంది. 30వ తేదీన మాయిశ్చర్ చూసి పాస్ అన్నాక కూడా 8 రోజులుగా కాంటా పెట్టే దిక్కే లేదు. 44 డిగ్రీల ఎండలో రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ, పిట్టల్లాగా రాలిపోతున్నారు. ఇది పూర్తిగా మీ ప్రభుత్వ చేతగానితనమే. మాయిశ్చర్ చూడటానికి పది రోజులు, సంచులివ్వడానికి వారం, కాంటాకు వారం, మిల్లుకు వెళ్లడానికి మరో వారం పడుతోంది. తీరా మిల్లుకు వెళ్లాక తాలు ఉందని చెప్పి లారీకి 4, 5 బస్తాలు కటింగ్ పెడుతున్నారు. అటు మార్కెట్లో తరుగు, ఇటు మిల్లులో కోత. అసలు మీకు వడ్లు కొనడం చేతనవుతోందా? ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ. గల్లీలకు వచ్చి రైతుల గోస వినండి. మీ రేవంత్ రెడ్డి పాలన ఎట్లా ఉందంటే ఢిల్లీకి నజరానా, రైతులకేమో జరిమానా అన్నట్టుగా తయారైంది. 69 సార్లు ఢిల్లీకి పోయి కప్పం కట్టే బదులు రైతులను పట్టించుకోండయ్యా. తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం. ఇప్పుడు ఎవరి తోలు తీస్తాడో చెప్పాలి. ప్రతి బస్తాకు 2-3 కిలోల తరుగు తీస్తుంటే ఏం చేస్తున్నారు మంచిర్యాలలో అకాల వర్షాలకు గోడ కూలి వడ్ల కుప్పల వద్ద ముగ్గురు రైతులు చనిపోయారు. నల్గొండ జిల్లాలో వడ్ల కుప్పల మీదనే రైతు గుండె ఆగి చనిపోయాడు. ఇంకెంత మంది బలైతే మీకు సోయి వస్తుంది అంటూ ప్రశ్నించాడు బీఆర్ఎస్ హయాంలో మేము 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాము. మీరు కొనడం చేతగాక అబద్ధాలు చెబుతున్నారని నేను మార్కెట్ కు వస్తున్నానని తెలిసి ఈరోజు 4, 5 లారీలు పంపించారు..మేమొస్తే తప్ప మీరు లారీలు పంపరా. రైతు భరోసా వారోత్సవాలు అని సిగ్గులేకుండా సంబరాలు చేస్తున్నారు. ఏ మొహం పెట్టుకుని చేస్తున్నారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, కొనుగోళ్లు అన్నీ ఎగ్గొట్టినందుకు చేస్తున్నారా ఈ వారోత్సవాలు అంటూ ప్రశ్నించాడు దేశ చరిత్రలో యూరియా అమ్మకాలపై నిషేధం విధించిన ఏకైక ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే. అంటూ దెప్పి పొడిచాడు కూరగాయలు, ఆయిల్ పామ్ పండించే రైతులకు యూరియా అమ్మొద్దని బోర్డులు పెట్టడం మీ ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనం. అని విమర్శిస్తూ మొక్కజొన్న, సన్ ఫ్లవర్ కొని నెలలు దాటుతున్నా రైతులకు ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా వేయలేదని అన్నారు. జొన్నలు, శనగలు కొననే లేదు. కానీ 48 గంటల్లో పైసలు వేస్తున్నామని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారంటూ కేసీఆర్ హయాంలో కరెంటు, సాగునీరు, రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ మీరు ధాన్యం కొనకుండా జాప్యం చేసి, రైతులు దళారులకు అగ్గువకు అమ్ముకునేలా కుట్ర చేస్తున్నారని అన్నారు. వాతావరణ శాఖ అకాల వర్షాలు, తుఫాను హెచ్చరికలు జారీ చేస్తోంది. వర్షం వస్తే చౌటుప్పల్ మార్కెట్ అంతా నీట మునిగి వడ్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు భయపడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే మేల్కొని మార్కెట్లకు సరిపడా లారీలు, గన్నీ బ్యాగులు పంపాలి. మిల్లర్లకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసి యుద్ధప్రాతిపదికన వడ్లు కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు

# మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయం.. ఎమ్మెల్యే...

**- జర్నలిస్టుల కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం.....**

**- రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు......**





మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయంగా ధ్యేయంగా ముందుకు పోతున్నామని జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు37.01 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.మెదక్ పట్టణాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.గాముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పట్టణ ప్రాంత అవసరాలను గుర్తించి వారి కి మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. మెదక్ పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్ శంకుస్థాపన చేశారు. టి యు ఎఫ్ ఐ డి సి, ఎస్ బి ఎం పథకాల కింద, మెదక్ పట్టణంలో 37.01 కోట్ల రూపాయల వ్యయంతో మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు స్లాబ్‌ల నిర్మాణంకు పనులను శంఖుస్థాపన చేశారు.వార్డు నెం. 1-ఔరంగాబాద్ ప్రాంతం బీసీ కమ్యూనిటీ హాల్ సమీపంలో సీసీ డ్రెయిన్‌లు, స్లాబ్‌లు మరియు రోడ్ల నిర్మాణంకు ?36 లక్షలు, వార్డు నెం. 2-అవుసులపల్లిమాధురి దేవయ్య ఇంటి సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణం 32 లక్షలు, వార్డు నెం. 3లో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు, వార్డ్ నెం. 5-మిలిటరీ కాలనీ, జంబికుంట, ఇందిరాపురి కాలనీలు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో అభివృద్ధి పనులు 76 లక్షలు, వార్డు నెం 19-చర్చి ప్రాంతం 100 మంది సభ్యుల కోసం జీ ం3 వసతి గృహ నిర్మాణంకు రూ.14.77 లక్షలు, వార్డు నెం. 6 అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.39.50 లక్షలు, వార్డు నెం. 7 ఖుత్‌బిష్లాం మసీదు రోడ్డుకు సమీపంలో, వాటర్ ప్లాంట్ దగ్గర సీసీ రోడ్ల నిర్మాణం రూ.35 లక్షలు, వార్డు నెం. 28 కమ్యూనికాంత ఫోర్ట్ రోడ్డులో సిసి డ్రైనేజీలు మరియు రోడ్ల నిర్మాణం 30 లక్షలు, వార్డు నెం. 14-నవాపేట ప్రాంతంలో అభివృద్ధి పనులు 30 లక్షలు, వార్డు నెం. 12 2 బి హెచ్ కె ప్రెస్ కాలనీ ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద సీసీ డ్రెయిన్లు, స్లాబులు మరియు రోడ్ల నిర్మాణం 160 లక్షలు, వార్డు నెం. 13 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం రూ.37.01 కోట్ల రూపాయల విలువైన మొత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అరె నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వస్తువులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,